GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 22-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి


జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పింఛన్ల పంపిణీపై వెలుగులోకి వచ్చిన గణాంకాలు ఇప్పుడ మరోసారి చర్చకు దారితీస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా మొత్తం 59,383 పింఛన్లు అందుతున్న నట్లటోంటే.. ప్రతి పింఛన్ వెనుక ఉన్న అర్హతను అధికాకులు పూర్తిస్థాయిలో పరిశీలించారా? అనర్హులు ఎవరైనా లబ్ధి పొందుతున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పింఛన్లు అందిస్తోంది. అయితే ఈ సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే పంపిణీ వ్యవస్థలో పారదర్శకత అత్యంత అవసరం.

మిగతా 5లో

ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఆవిరి...

అమెరికాలో మునుగోడు యువకుడి మృత్యువాత!

- అమెరికాలో రోడ్డు ప్రమాదం.. మునుగోడు యువకుడు దుర్మరణం!
- ఉద్యోగం సాధించిన వారం రోజులకే విషాదాంతం..
- సాయితేజ మృతిపట్ల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంతాపం
- సాయితేజ మృతితో మునుగోడులో విషాదచాయలు
- కన్నీరుమున్నీరవుతున్న కుటుంబసభ్యులు



3లో



అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. శనివారం రోజు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను గుర్తించి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



4లో

- జై సబితమ్మ... జై.. కెఎల్ఆర్ అంటూ నినాదాలతో మారుమ్రోగిన సభ ప్రాంగణం..!
- ప్రోటోకాల్ రాజకీయాలు వద్దు --- అభివృద్ధి కార్యక్రమాలే ముద్ద--- మంత్రి సీతక్క
- మంత్రి సీతక్క ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతో సద్దుమణిగిన ప్రోటోకాల్ రగడ..!
- నియోజకవర్గంలో 4,773 మందికి పింఛన్లు. రూ.37.13 కోట్లతో 13 రోడ్లకు శంకుస్థాపన

కంది శివారులో 56 కేజీల క్లోరో హైడ్రేట్ పట్టివేత

కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు కారులో అక్రమ రవాణా

రూ.2.80 లక్షల విలువైన రసాయనం స్వాధీనం

ఒకరి అరెస్ట్, మరొకరిపై కేసు నమోదు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 21: కల్తీ కల్లు తయారీకి వినియోగించే క్లోరో హైడ్రేట్‌ను అక్రమంగా తరలిస్తున్న ముఠాపై మెదక్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి 56 కేజీల క్లోరో హైడ్రేట్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. 2.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ ఘటనలో ఒకరిని అరెస్టు చేయగా, మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. రవాణాకు ఉపయోగించిన మారుతి కారును సీజ్ చేశారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరో హైడ్రేట్, ఆల్ప్రజోలం వంటి రసాయనాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శనివారం ముందస్తు సమాచారం మేరకు మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ జాతీయ రహదారి 161, 165 మార్గాల్లో వాహనాల తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో కంది గ్రామం వద్ద అనుమానాస్పదంగా వెళ్తున్న మారుతి కారును ఆపి తనిఖీ చేయగా, అందులో 28 కేజీల చొప్పున రెండు బ్యాగుల్లో మొత్తం 56 కేజీల క్లోరో హైడ్రేట్ లభ్యమైంది. కారులో ఉన్న ఉమాకాంత్ గౌడ్ (28)ను అదుపులోకి తీసుకుని విచారించగా, తన బావ తిప్పారం వెంకట్ గౌడ్ (40) సూచన మేరకు కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు క్లోరో హైడ్రేట్ తీసుకెళ్తున్నట్లు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. తిప్పారం వెంకట్ గౌడ్ క్లోరో హైడ్రేట్, ఆల్ప్రజోలం వ్యాపారం చేస్తున్నట్లు విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. దీంతో అతనిపై కూడా కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న క్లోరో హైడ్రేట్, మారుతి కారుతో పాటు నిందితుడిని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో సీఐలు శ్రీనివాస్, బిజ్జా నాయక్, ఎస్ఐ శంకర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. క్లోరో హైడ్రేట్‌ను పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి, జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, మెదక్ డిప్యూటీ కమిషనర్ ఏ. చంద్రయ్య, అసిస్టెంట్ కమిషనర్ డి. గాయత్రి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి మండలం జేపీ నగర్ సమీపంలోని జియో పెట్రోల్ బంక్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కల్వకుర్తి ఎస్సై కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల జిల్లా నూనెపల్లి గ్రామానికి చెందిన జట్కా చంద్రశేఖర్ పోల్కంపల్లి నుంచి కల్వకుర్తికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో జేపీ నగర్ సమీపంలోని జియో పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ కోసం వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని కారు ఢీకొట్టింది. దీంతో చంద్రశేఖర్ రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో జేపీ నగర్ నుంచి దేవరకొండ వైపు వెళ్తున్న మరో కారు అతనిపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బామ్మర్ది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

చిట్యాల 9వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో



చిట్యాల క్రైమ్ మిర్రర్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులను 9వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేష్ చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు బొబ్బలి సందీప్ రాంరెడ్డి, కోనేటి ఎల్లయ్య, గాలి యాదమ్మ లింగయ్య, జీరిపోతుల సత్యనారాయణ, కుక్కల లత, కోఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, షైదాది ఇబ్రహీం, సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, వేముల మచ్చగిరి, బాతుక మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): ఈ నెల 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం అచ్చంపేట పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయనున్న బహిరంగ సభా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సభా వేదిక, ప్రజలకు కూర్చునే సదుపాయాలు, వాహనాల పార్కింగ్, రాకపోకల మార్గాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, బారికేడ్లు, అత్యవసర వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక మార్గాలు, పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అచ్చంపేట నియోజకవర్గానికి విచ్చేసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవసహాయం, అచ్చంపేట డీఎస్పీ పి. శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అందోల్ విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులు నడపాలి

110 మంది విద్యార్థుల చదువుకు ఆటంకం

బస్సులు ఏర్పాటు చేయకుంటే హైవే దిగ్బంధం

అందోల్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 21: అందోల్ నియోజకవర్గంలోని చందంపేట, అల్మాయిపేట, సాయిబాన్‌పేట గ్రామాలకు విద్యార్థుల సౌకర్యార్థం వెంటనే ఆర్టీసీ బస్సులు నడపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆర్టీసీ మెదక్ రీజినల్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. నర్సిములు, అందోల్ కమిటీ కార్యదర్శి జి. రాజు మాట్లాడుతూ అల్మాయిపేట నుంచి 40 మంది, చందంపేట నుంచి 20 మంది, సాయిబాన్‌పేట నుంచి 50 మంది కలిపి సుమారు 110 మంది విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు జోగిపేటపై ఆధారపడుతున్నారని తెలిపారు. ఆయా గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చదువుకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మూడు గ్రామాల గ్రామపంచాయతీల తీర్మానాల ప్రతులు, విద్యార్థుల, గ్రామస్థుల సంతకాలతో గత సెప్టెంబర్ 11న డిపో మేనేజర్‌కు వినతిపత్రాలు అందజేసినా అధికారులు స్పందించలేదని విమర్శించారు. పలుమార్లు అధికారులను కలిసినా బస్సు సౌకర్యం కల్పించకపోవడం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు గ్రామాలకు వెంటనే ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి జాతీయ రహదారులను దిగ్బంధించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



రాజగోపాల్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి

బోయపల్లి వెంకన్న గౌడ్



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం చిన్నకాపర్తి మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై పున్నా కైలాష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ చిన్నకాపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నోరు ఉంది కదా అని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని, గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఢిల్లీ స్థాయి నాయకుడని, ఆయనను విమర్శించే స్థాయి పున్నా కైలాష్‌కు లేదన్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఏ గ్రామానికి వెళ్లారని, ఏ మండలంలో సమావేశం నిర్వహించారని ప్రశ్నించారు. కనీసం ఏ గ్రామంలో పార్టీ పరిస్థితి ఎలా ఉందో తెలుసా అని నిలదీశారు. ముందుగా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని, అనవసర రాజకీయాలు మానుకోవాలని సూచించారు. రాజగోపాల్ రెడ్డి అంశం ఏఐసీసీ పరిధిలో ఉందని, ఈ విషయంలో అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదని బోయపల్లి వెంకన్న గౌడ్ పేర్కొన్నారు.

గ్రామీణ యువతకు ఉచిత సాంకేతిక శిక్షణ:

డిసెంబర్ 1 నుంచి కల్వకుర్తిలో 'సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ' ప్రారంభం



క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు : మారుమూల గ్రామీణ ప్రాంతాల యువతకు ఆధునిక సాంకేతిక విద్యను ఉచితంగా అందించి, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ' ప్రారంభం కానుంది. ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేస్తున్న ఈ శిక్షణ కేంద్రం డిసెంబర్ 1వ తేదీ మంగళవారం నుంచి కల్వకుర్తి ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ఓల్డ్ కృష్ణవేణి జూనియర్ కాలేజ్ బిల్డింగ్‌లో అందుబాటులోకి రానుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ పొందలేని గ్రామీణ యువతకు, ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో కల్వకుర్తిలోనే కంప్యూటర్ ల్యాబ్ సదుపాయంతో కూడిన పూర్తి ఉచిత శిక్షణను అందిస్తున్నారు. ఇందులో ఏఐ, ఎంఎల్ , జావా ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, పైథాన్ ప్రోగ్రామింగ్, ఎస్క్యూఎల్ , డిజిటల్ మార్కెటింగ్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, జీఎస్టీ, ట్యాలీ ఆ టాక్సేషన్‌తో పాటు నాన్-ఐటీ, సాఫ్ట్ స్కిల్స్, ఆప్టిట్యూడ్,రీజనింగ్‌లలో శిక్షణ ఇస్తారు. కేవలం శిక్షణకే పరిమితం కాకుండా ఇంటర్వ్యూ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ సహకారం కూడా అందించనున్నారు.ముఖ్యంగా ప్రస్తుత టెక్నాలజీ రంగంలో అత్యంత కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కోర్సులో పైథాన్ ప్రాథమిక అంశాలు, డేటా అనాలిసిస్, ఏఐ టూల్స్ వినియోగంపై అవగాహన కల్పిస్తారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ గూగుల్ ఫారమ్ ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చని, మరిన్ని వివరాల కోసం 6300 553 467 నంబర్‌లో సంప్రదించాలని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ప్రతినిధులు కోరారు.

గ్రామ, పట్టణ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్ పట్టణంలో రూ. 2.05 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

రూ. 40 లక్షలతో పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం



క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు : గ్రామాలు, పట్టణాల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శనివారం కడ్తాల్ పట్టణ కేంద్రంలో హెచ్ఎండీఏ, డీఎంఎఫ్‌టీ, ఎన్ఆర్ఈజీఎస్, సీఆర్ఆర్, సీడీఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ. 2.05 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పనులను ప్రారంభించారు. అదేవిధంగా రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కడ్తాల్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇప్పటివరకు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ. 1,700 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు రాకపోకల్లో సౌకర్యం కలగడంతో పాటు పారిశుధ్య సమస్యలు తొలగిపోతాయన్నారు. పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయ నిర్మాణంతో పరిపాలన ప్రజలకు మరింత చేరువవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఆసిఫ్ అలీ, పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు సింగిల్ విండో ఛైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పట్టణ సర్పంచ్ రాయికంటి భిక్షపతి, ఉపసర్పంచులు యాదగిరిరెడ్డి, లకుపతి నాయక్, ఎండోమెంట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఏఈ పరమేష్, కార్యదర్శి అల్లాజి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చేగురి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నరసింహ, మండల అధ్యక్షులు పోతుగంటి శంకర్, పట్టణ అధ్యక్షులు మాలే మల్లేష్, వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్, ఆమనగల్లు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు బాలరాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఆవిరి... అమెరికాలో మునుగోడు యువకుడి మృత్యువాత!

మునుగోడు క్రైమ్ మిర్రర్: అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రానికి చెందిన ఈరమళ్ల సాయితేజ (25) మృతి చెందాడు. ఎంతో కష్టపడి చదువుకుని, ఉన్నత భవిష్యత్తు కోసం అమెరికా వెళ్లిన యువకుడు.. ఉద్యోగం సాధించిన వారం రోజులకే మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళితే.. మునుగోడు మండల కేంద్రానికి చెందిన ఈరమళ్ల ప్రసాద్, శ్రీకన్య దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడైన సాయితేజ ఈ ఏడాది ఆగస్టులో ఉన్నత చదువులు, ఉద్యోగం కోసం అమెరికాలోని న్యూయార్క్‌కు వెళ్లాడు. ఇటీవలే అతడికి ఉద్యోగం లభించడంతో కుటుంబ సభ్యులు ఎంతో సంతోషించారు. అయితే ఆ ఆనందం ఎంతోకాలం నిలవలేదు.బుధవారం రాత్రి ఇంటర్‌స్టేట్-90 రహదారిపై ప్రయాణిస్తున్న సమయంలో సాయితేజ కారు అడ్డుగా వచ్చిన జింకను ఢీకొట్టింది. దీంతో రహదారిపై నిలిచిపోయిన కారును వెనుక నుంచి వేగంగా వచ్చిన సరుకు రవాణా వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయితేజ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.చేతికి అందివచ్చిన కుమారుడు అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్న వార్తతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఉద్యోగం సాధించి తమ కుటుంబానికి అండగా నిలుస్తాడని ఆశించిన యువకుడు అకాల మరణం చెందడంతో మునుగోడులో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల సమాచారం ప్రకారం సాయితేజ పార్థివదేహం ఆదివారం రాత్రికి తెలంగాణకు చేరుకోనుండగా, సోమవారం నల్లగొండలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాయితేజ మృతి పట్ల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంతాపం

మునుగోడుకు చెందిన ఈరమళ్ల సాయితేజ అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎంతో కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించి, తన కలలను సాకారం చేసుకుంటున్న తరుణంలో ఇలా అకాల మరణం చెందడం అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో సాయితేజ కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



గుండాలలో ట్రాక్టర్‌కు నిప్పు.. రూ.2.5 లక్షల నష్టం!

పెట్రోల్ పోసి దగ్ధం చేసినట్లు అనుమానాలు.. గుర్తుతెలియని వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :- గుండాల మండల కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పంటించి దగ్ధం చేసిన ఘటన కలకలం రేపింది. మండల కేంద్రానికి చెందిన సంగు నవీన్ తండ్రి మల్లయ్యకు చెందిన ట్రాక్టర్‌ను దుండగులు లక్ష్యంగా చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనలో ట్రాక్టర్ చాలా వరకు కాలిపోగా సుమారు రూ. 2.5 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. శుక్రవారం సాయంత్రం పొలం దున్నిన అనంతరం ట్రాక్టర్‌ను బావి వద్ద నిలిపి నవీన్ ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో బావి వద్దకు వెళ్లి చూడగా ట్రాక్టర్ భాగంలో దగ్ధమైన స్థితిలో కనిపించింది. ట్రాక్టర్ చుట్టూ అక్కడక్కడ గడ్డి వేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు ఆనవాళ్లు ఉన్నాయని బాధితుడు అనుమానం వ్యక్తం చేశాడు. కేవలం రెండేళ్ల క్రితమే కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను కావాలనే దగ్ధం చేసి ఉంటారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.



ఈ ఘటనపై గుండాల పోలీసులకు ఫిర్యాదు చేసి, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి సీతక్క





మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) రంగారెడ్డి జిల్లా;మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ, బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం సందడిగా సాగింది. సభ ప్రాంగణం మొత్తం జై సబితమ్మ... జై.. కెఎల్ఆర్ అంటూ నినాదాలతో మారుమ్రోగింది.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వేదికపైకి రాగానే కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొద్దిసేపు సభ ప్రాంగణం నినాదాలతో హోరెత్తింది. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.75 లక్షల పింఛన్లు మంజూరు చేయగా, మహేశ్వరం నియోజకవర్గంలో 4,773 మందికి పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఈ నెల 25 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నాం. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూరుతోంది"బి అని మంత్రి వివరించారు.ఇంకా పింఛన్లు మంజూరు కాని అర్హులైన దరఖాస్తుదారులను కూడా గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని, మిగతా సమయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా నాయకులు కలిసి పనిచేయాలని సూచించారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.6 వేల పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రూ.37.13 కోట్లతో 13 బీటీ రోడ్లు అదే రోజు మహేశ్వరం నియోజకవర్గంలో ం+=ణూ ద్వారా ్రా=ఱుణ ఆధ్వర్యంలో బీటీ రోడ్ల నిర్మాణం, ఆధునీకరణ, పటిష్టపరచడం మరియు నిర్వహణ పనులకు శంకుస్థాపన చేశారు.హామ్ (దశ-1) పథకంలో భాగంగా ప్యాకేజీ నంబర్-12 కింద రూ.37.13 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 43.38 కిలోమీటర్లపొడవున 13 రోడ్లఅభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ప్రోటోకాల్ రాజకీయాలు వద్దు - అభివృద్ధే ముద్దు: మంత్రి సీతక్క కార్యక్రమంలో ప్రోటోకాల్ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క.. "ప్రోటోకాల్ రాజకీయాలు వద్దు - అభివృద్ధి కార్యక్రమాలే ముద్దు. పదవులు, ప్రోటోకాల్ కంటే ప్రజలకు మేలు చేసే పనులే ముఖ్యం. అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేద్దాం" అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని సద్దుమణిగించారు. అనంతరం కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాళ్ళ సింగారం పీఎస్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాళ్ల సింగారం లో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుండే జీవిత లక్ష్యం ఎంచుకొని తమ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి పలువురిని అలరింపజేశారు. కలెక్టర్ గా ఎస్ నిషిత, డీఈవోగా ఎం వీరభద్ర, ఎంఈఓ గా డి శశిత, గ్రామ సర్పంచ్ గా టీ భావగ్న, ప్రధానోపాధ్యాయులుగా డి లక్షిత, ఉపాధ్యాయులుగా వి శివ రాజేశ్వరి, వి యశస్విని, ఎం యశ్వంత్, యు జయశ్రీ, ఎన్ స్నేహ, టీ చైత్ర, డి మోక్షిత, కే యశశ్రీ, ఎం గణపతి లు పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు సోమాని, వీరమల్ల సైదులు, గోసుల వెంకన్న, తోట రాంబాబు, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ శ్రీమతి దుబాని గౌతమి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కసిరెడ్డి:

రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేత

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు .: ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆనంద్ కుటుంబానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న ఆయన శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కష్ట సమయంలో భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం కాంట్రాక్టర్ మల్లారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులు శేఖర్, మహేష్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, మాజీ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శీను నాయక్, మండల వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.





ఆమనగల్లు పీఏసీఎస్ నూతన పాలకవర్గం తొలి కార్యవర్గ సమావేశం

రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతామని చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి హామీ

క్రైమ్ మిర్రర్ ఆమనగల్లు: ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం తొలి కార్యవర్గ సమావేశం శనివారం చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. అలాగే, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆన్‌లైన్ సేవలను కూడా నిరంతరం అందుబాటులో ఉంచుతూ పారదర్శకంగా సేవలు అందిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు కాలే మల్లయ్య, పాత్లావత్ ఆనంద్ కుమార్, జి. యాదమ్మ, వి. వెంకటమ్మ, ఎన్. నారాయణ, టి. పెంటమ్మ, కె. భగవాన్ రెడ్డి, డి. బాల్ రెడ్డి, ఎన్. సీతారాం, ఎన్. నర్సింహ, ఎన్. రాజు, కె. స్టాలిన్ కిషన్, సంఘం సెక్రటరీ పద్మాకర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల బీమాతో రైతుకు పీఏసీఎస్ ఆర్థిక భరోసా..


బర్రె మృతికి రూ.లక్ష పరిహారం చెక్కు అందజేత

సహకార సంఘం ద్వారా రుణాలు తీసుకునే రైతులు పశువులకు రైతులకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలి: శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: బొల్లారం వెంకట్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి రావులపల్లి గ్రామానికి చెందిన జాంగిర్ సహకార సంఘం ద్వారా 10 గేదెలకు రుణాలు తీసుకోగా, వాటిలో ఒక బర్రె మృతి చెందడంతో బీమా ద్వారా రూ.లక్ష పరిహారం మంజూరైంది. శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాధిత రైతుకు రూ.లక్ష పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులు పశువులపై రుణాలు సహకార సంఘం ద్వారా తీసుకోవాలని, రుణం పొందిన ప్రతి పశువుకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. అనుకోని పరిస్థితుల్లో పశువులు మృతి చెందినప్పుడు బీమా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం పనిచేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామ్ రెడ్డి పాల్గొన్నారు.



పింఛన్ల లెక్కలు తేల్చారా...?



గణాంకాలు పెద్దవి.. బాధ్యత మరింత పెద్దది

జిల్లాలో పింఛన్ల సంఖ్య 59,383కు చేరిన నేపథ్యంలో సంబంధిత శాఖలపై బాధ్యత కూడా పెరిగింది. ప్రతి గ్రామంలో పింఛన్ పొందుతున్న వారి వివరాలు, వారి ప్రస్తుత పరిస్థితి, అర్హత ప్రమాణాలు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉంది. లబ్ధిదారుల మరణాలు, చిరునామా మార్పులు, ఒకే వ్యక్తికి బహుళ పింఛన్లు అందుతున్నాయా? అర్హత కోల్పోయిన వారు ఇంకా పథకంలో కొనసాగుతున్నారా? వంటి అంశాలపై సమగ్ర పరిశీలన జరిగితేనే ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత సాధ్యమవుతుంది.

క్షేత్రస్థాయి పరిశీలన ఎక్కడిదాకా వచ్చింది?

పింఛన్ల అర్హతలపై అధికారులు చేపట్టిన పరిశీలన వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాలను పరిశీలించారా? అనుమానాస్పద వివరాలు గుర్తించారా? అర్హత లేని వారి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై సంబంధిత శాఖ స్పష్టత ఇవ్వాలి. అదే సమయంలో నిజమైన అర్హులకు అన్యాయం జరగకుండా చూడటం కూడా అధికారుల బాధ్యత. పత్రాల లోపాలు, సాంకేతిక సమస్యలు లేదా ఇతర కారణాలతో పింఛన్లు నిలిచిపోయిన వారిని గుర్తించి వారికి న్యాయం చేయాలి.

ప్రజలకు అందుబాటులో ఉండాలి లబ్ధిదారుల వివరాలు

ప్రతి గ్రామంలో పింఛన్ లబ్ధిదారుల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచడం, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది, పింఛన్ అనేది పేద కుటుంబాలకు జీవనాధారం. అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగకూడదు. అదే సమయంలో ప్రభుత్వ నిధులు అనర్హుల చేతుల్లోకి వెళ్లకుండా పర్యవేక్షణ ఉండాలి.

అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు

జిల్లాలోని 59,383 పింఛన్లపై సమగ్ర పరిశీలన జరిగిందా? అనర్హుల గుర్తింపు ప్రక్రియ ఏ దశలో ఉంది? పింఛన్ల పంపిణీలో పారదర్శకత కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. సంక్షేమ పథకాలపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే లెక్కలు మాత్రమే కాదు.. ఆ లెక్కల వెనుక నిజానిజాలు కూడా వెలుగులోకి రావాలి.

నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. 'క్రైమ్ మిర్రర్' కావు కాస్తుంది

కామ్రేడ్ గులాం రసూల్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం

క్రైమ్ మిర్రర్ సంశీస్థాన్,నారాయణపురం :-సిపిఐ మాజీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ కామ్రేడ్ గులాం రసూల్ 11వ వర్ధంతి నారాయణపురం సిపిఐ కార్యాలయం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ గులాం రసూల్ లేని లోటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు కమ్యూనిస్టు పార్టీని ఈ ప్రాంతంలో బలమైన శక్తిగా నిలబెట్టడంలో ఆయన పాత్ర చాలా ఉన్నదని అదేవిధంగా ప్రజా ప్రతినిధిగా 30 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ జీవితం లో మునుగోడు నియోజకవర్గం ప్రజలకు త్రాగు, సాగునీరు కావాలని సుదీర్ఘకాలంగా ప్రజలను సమీకరించి పాదయాత్రలు, ధర్నాలు పీకటింగులు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ప్రముఖ పాత్ర పోషించాలని అదేవిధంగా రాచకొండ ప్రాంతంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని రాకుండా చేయడంలో విజయం సాధించారని గిరిజన తండాలకు, హరిజనులకు ఇండ్లు ఇళ్ల స్థలాల కొరకు ప్రభుత్వం తో కొట్లాడి ఇప్పించిన చరిత్ర కామ్రేడ్ రసూల్ కి ఉన్నదని ఆయన గుర్తు చేశారు. విద్యార్థి సంఘం నుంచి మొదలైన ఆయన ప్రస్థానం కమ్యూనిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్గా ఎన్నికై అనారోగ్యంతోనే మరణించడం జరిగింది. భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన కళలు కన్న సమాజం కొరకు ప్రతి



కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య , మండల కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, సుర్వి నర్సింహ, పందుల యాదగిరి సింగ పంగ రమేష్ ,పల్లె గోపాల్ రెడ్డి, మొగుదాల సత్తయ్య, కొండూరి స్వామి, శనిగల జంగయ్య, కట్ట మహేందర్, పల్లె రాములు, పబ్బు మారయ్య సూరేపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీకి ఏఐసీసీ కీలక బాధ్యతలు..



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి : తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీకి కాంగ్రెస్ అధిష్టానం మరో కీలక బాధ్యతలను అప్పగించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆయనను కర్ణాటక రాష్ట్ర ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించింది. గత 25 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఇప్పటికే తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు తాజాగా ఏఐసీసీ స్థాయిలో మరో ముఖ్యమైన బాధ్యత లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతానికి, నాయకులు, కార్యకర్తల సమన్వయానికి ఆయన తన అనుభవంతో కృషి చేస్తారని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీకి పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజే సారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కి చెందిన రంగారెడ్డి జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ ఆయాజ్ అహ్మద్ ఖాన్ వారిని కలిసి శాలువా తో సత్కరించి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ నాయకుల సేవలను గుర్తించిన ఎ ఐ సిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే కి, రాహుల్ గాంధీ కి, సోనియా గాంధీ లకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

చెకుముకి సైన్స్ సంబురాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

నేరేడుచర్లలో మండల స్థాయి చెకుముకి సంబురాల నిర్వహణ

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సౌజన్యంతో బహుమతులు అందజేత



క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల: చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రభుత్వ , ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల ప్రధమ,పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ద్వితీయ స్థానాల్లో నిలవగా ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధమ,పినాకిల్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ద్వితీయ బహుమతులు సాధించారు. రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలల్లో బీసీ గురుకుల బాలురు రామాపురం ప్రధమ,బీసీ గురుకుల బాలికలు ద్వితీయ స్థానాలు సాధించారు. అనంతరం జిల్లా ఆంగ్ల ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల భాషా ప్రావీణ్య పోటీల్లో పెంచికల్ దీన్నే పాఠశాల నుండి పూజిత,శ్రీజ,నాగశ్రీలు,పీఎంశ్రీ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నుండి అక్షర దీపిక,భవ్యశ్రీ లు సోమవారం ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రజ్ఞలు బహుమతులు గెలుపొందారు. వీరికి నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సౌజన్యంతో బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు,టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రము,సాంకేతిక అంశాల్లో ఆసక్తితో పాటు,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం అభినందనీయమని,జిల్లా ఆంగ్ల ఫోరం నేతృత్వంలో విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించేందుకు ఆంగ్ల భాషా ప్రావీణ్య పోటీలు నిర్వహించడం ప్రశంసించదగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి, సీనియర్ సభ్యులు గుండా సత్యనారాయణ,కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, ఉపాధ్యాయులు సైదులు , మానస , భానుమతి ,విజయ్ రామానుజం,వెంకటేశ్వర్లు నారాయణమ్మ ,సైదయ్య, జానకిరాములు, శౌరి నరసింహారావు రషీద్ ఖాన్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు చేసిన చెక్కులు లబ్ధిదారులు పెద్దగోని అరవింద్ – 56000/-, ఎడ్ల ముత్యాలు 27000/-, ఉప్పరగొని కిరణ్ 23000/-, గోసుకొండ యాదగిరి 32000/-, గుర్రం వెంకటేశం 55000/-, చిలువేరు సోమయ్య 44000/- లకు మంజూరయ్యాయి. సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మందు గుల బాలకృష్ణ, ఏపూరి సతీష్ వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ గాడ్, సభవత్ రఘు, కట్ల వనజ భాస్కరాచారి, సింగపంగ ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరు శీను, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, , రత్తిపెల్లి యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి, గ్రామ శాఖ కార్యదర్శి రేవన పెల్లి గోపాల్, గుత్త శేఖర్ రెడ్డి, చిలివేరు పాల అంజయ్య, చిలువేరు కృష్ణ, పల్లె గోపాల్ రెడ్డి, పెద్దగోని విష్ణు గౌడ్, బానోతు కిరణ్, వడ్డేపల్లి శివ, వలిగొండ మాధవులు, సూర్య పెల్లి జనార్ధన్, పెద్ద గోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన...



క్రైమ్ మిర్రర్ మాదాపూర్: శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం పద్మశ్రీ శ్రీమతి పద్మజ రెడ్డి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. గణేశా నృత్యం, సద శివునకు వందనం, జతిస్వరం, నటేశ కౌతం, శివుడు తాండవమాడెను, శివ చరితం, భావములోన, నాగ స్తుతి, తాండవం, శివాష్టకం వంటి అంశాలను కళాకారులు గరిమ, సాయి శ్రీనిత, శాన్వి శ్రీ, రితిక, భూమి, అనన్య, మాన్య, తేజస్విని, మిధున, రిత్విక, నియతి, హిమశ్రీ, నాయన, వేదంశి, అక్షర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామాన్ని సందర్శించిన పర్యాటకులు, కళాభిమానులు ఈ నృత్య ప్రదర్శనను తిలకించి చిన్నారుల ప్రతిభను అభినందించారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం.



కేశంపేట,(క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని గ్రామ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మత్స్య కార్మికులు సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు అల్లే శ్రీనివాసులు, డైరెక్టర్లు అల్లే నరేష్, కాడమోని శ్రీధర్, మాజీ అధ్యక్షులు జంగయ్య, సంఘం సభ్యులు జి.జంగయ్య, జి.పెంటయ్య, జి.రవి, కె.సురేష్, కె.యాదయ్య, కె.సత్యనారాయణ, కె.కుమార్, కె.వెంకటేశ్, కెబాస్కర్, కె.కృష్ణయ్య, ఏ.బాలరాజు, ఏ.శ్రీను, ఏశేఖర్, ఏ.నర్సింహ, ఏ.కృష్ణ, ఏ.బాలయ్య, ఏ.బాలరాజు, ఏ.ప్రభాకర్, ఏ.శంకరయ్య, ఏ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి పొదుపు పై అవగాహన ర్యాలీ...

విద్యార్థుల చైతన్యం...



క్రైమ్ మిర్రర్ కొండాపూర్ : నీటి సంరక్షణ ఆవశ్యకతను చాటుతూ ఎస్ ఆర్ డిజి స్కూల్ జూబ్లీహిల్స్ విద్యార్థులు శనివారం నాడు అవగాహన ర్యాలీ నిర్వహించారు.“నీటిని పొదుపు చేద్దాం – జీవితాన్ని కాపాడుదాం, నీరు అమూల్యం – వృథా చేయొద్దు” అనే నినాదాలతో పాఠశాల ముందు నుండి ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులు, బ్యానర్లతో నీటి ప్రాధాన్యత, పొదుపు చర్యలపై ప్రజలకు, తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు.”ప్రతి చుక్కా ముఖ్యం, నీరు ఉంటేనే జీవనం” అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ డిజి ప్రైసిపల్ అర్చన, ఏ.జీ ఎం.లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాదాపూర్ సర్కిల్-50 లో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం - దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం...



క్రైమ్ మిర్రర్ మాదాపూర్: ప్రతి కుటుంబానికి ఒక భరోసా నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కేంద్రం మాదాపూర్ సర్కిల్-50 పరిధిలోని గుట్టల బేగంపేట్, మాదాపూర్ వార్డు ఆఫీసు లో ప్రారంభమైంది. ఈ కేంద్రంలో అర్హులైన కుటుంబాల నుండి దరఖాస్తులను స్వీకరించి, ధృవీకరణ ప్రక్రియను అధికారులు చేపడుతున్నారు. లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత భీమా కవరేజీ అందించడమే ఈ పథకం లక్ష్యం. అర్హులైన ప్రజలందరూ తమ సమీపంలోని స్వీకరణ కేంద్రానికి వెళ్లి ఆధార్ కార్డు, రేషన్ కార్డు తో నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



మునుగోడు క్రైమ్ మిర్రర్: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు ఇప్పర్తిలో ఘనంగా జరుపుకున్నారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముదిరాజు జెండా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పులకరం సైదులు ఎగురవేశారు.మత్స్యకారులకు 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు..మండల నాయకులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నెహ్రూ నగర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం....

క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నెహ్రూ నగర్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవానికి శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చండూరు హైస్కూల్లో ఘనంగా జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) చెకుముకి మండల స్థాయి పోటీలు

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందజేత





చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు హైస్కూల్లో శనివారం జన విజ్ఞాన వేదిక(జేవీవీ) చెకుముకి మండల స్థాయి పోటీలు మరియు విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు, జ్ఞాపికల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి(టామ్ రెడ్డి), ఎస్సై శివకుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంఈఓ సుధాకర్ రెడ్డిలు హాజరయ్యారు. వారు మట్లాడుతూ నమ్మకం, మూడ నమ్మకం వేరువేరు అని విద్యార్థులకు వివరించారు. తమ జీవితంలో ఎదురైన కొన్నిఘటనలను ఉదహరణగా చెబుతూ అందరు విజ్ఞాన వంతులు అవ్వాలని బాగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. మూడు రోడ్ల వద్ద నిమ్మకాయలు, కోడి గుడ్లు, అన్నం తిప్పివేయటం వంటి వాటితో ఏమి కాదని, దెయ్యాలు, భూతాలు అన్ని కూడా అభూత కల్పనలు అంటు వివరించారు. ఎనకటి కాలంలో గ్రామీణ ప్రాంతలలో నిరక్షరాస్యత ఉండేదని అంధ విశ్వాసాలతో అనేక ఆచారాలు పాటించేవారని తెలిపారు. అప్పటి కాలంలో ఇంట్లోని వృద్ధులు పిల్లలు రాత్రి వేళలో పడుకోకుండా మారాం చేస్తుంటే దెయ్యం వస్తుంది, భూతం వస్తుంది అంటు కల్లబొల్లి మాటలు చెప్పి పడుకోబెట్టేవారన్నారు. మన ఇల్లు పగడివేళలో ఎలా ఉంటుందో రాత్రి వేళలోను అలాగే ఉంటుందని కాని మనం చీకటిలో ఏదో ఉంటుందని భయపడుతామని అక్కడ ఏది ఉండదని అందంతా మన మానసిక భయాందోళనలు మాత్రమే అంటు వివరించారు. చేతబడులు, బానామతులు అన్ని ఉట్టివేనని వాటిని ఎంత మాత్రం పట్టించుకోవాల్సిన పనిలేదని తెలిపారు. భక్తి అంటే క్రమశిక్షణ అని భక్తికి మూడ నమ్మకానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ఎచ్ఎమ్ కోటేశ్వర్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక(జేవీవీ)డివిజన్ అధ్యక్షుడు,సీనియర్ పాత్రికేయుడు రాపోలు ప్రభాకర్, మండల అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు సంగేపు మల్లికార్జున్, సీనియర్ స్కూల్ అసిస్టెంట్ ఎస్. విజయలక్ష్మి, కళ్లెం వెంకట్‌రెడ్డి, సుధీర్‌బాబు,కరుణాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో యువతి అదృశ్యం.. కిరణ్‌పై తండ్రి అనుమానం



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 21: పటాన్‌చెరు పట్టణంలో 21 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా పిట్లం మండలం ధర్మారం గ్రామానికి చెందిన రాథోడ్ భీమ్ సింగ్ గత ఐదేళ్లుగా పటాన్‌చెరులో కూలి పనులు చేసుకుంటూ భార్య, పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. ఆయన కుమార్తె రేణుక (21) ఇంటర్మీడియట్ చదివి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటోంది. ఈ నెల 18వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో భీమ్ సింగ్ దంపతులు స్వగ్రామమైన ధర్మారం గ్రామానికి వెళ్లే ముందు తాము ఊరికి వెళ్తున్నట్లు కుమార్తెకు చెప్పి వెళ్లారు. అదే రోజు సాయంత్రం కుమార్తెకు ఫోన్ చేయగా మొబైల్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో పటాన్‌చెరులోని ఇంటికి తిరిగి వచ్చి చూడగా రేణుక కనిపించలేదు. బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన సమయంలో రేణుక తెలుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉందని, ఆమె ఎత్తు సుమారు 5 అడుగుల 1 అంగుళం ఉంటుందని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. పటాన్‌చెరుకు చెందిన కిరణ్ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించారు. యువతి ఆచూకీ కనుగొని తమ కుమార్తెను సురక్షితంగా అప్పగించాలని భీమ్ సింగ్ పోలీసులను కోరారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి


ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానీ ప్రారంభించిన .సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మరియు పాలకవర్గంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల కొరకు నిర్వహిస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, డిపిఓ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహా, మందు గుల బాలకృష్ణ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ గాడ్, సభవత్ రఘు, కట్ల వనజ భాస్కరాచారి, సింగపంగ ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరు శీను, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఏపూరి సతీష్, రాత్తిపెల్లి యాదయ్య, గునిగంటి రాజు గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి, గ్రామ శాఖ కార్యదర్శి రేవన పెల్లి గోపాల్, గుత్త శేఖర్ రెడ్డి, చిలివేరు పాల అంజయ్య, చిలువేరు కృష్ణ, పల్లె గోపాల్ రెడ్డి, పెద్దగోని విష్ణు గౌడ్, బానోతు కిరణ్, వడ్డేపల్లి శివ, సూర్య పెళ్లి జనార్ధన్, పెద్ద గోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సర్పంచుల ఫోరం కృషి

ప్రముఖ కంపెనీల్లో ఉపాధి కల్పనకు ప్రత్యేక చొరవ



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): వెల్దండ మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా వెల్దండ మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నివాసంలో ఆమె అధ్యక్షతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు ఈ సమావేశం జరిగింది. ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో కలిసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ... మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్హతలు కలిగిన యువతకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు మండల సర్పంచుల ఫోరం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న యువతీ, యువకులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు (10వ తరగతి, ఇంటర్), ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి కల్పనలో ప్రజాప్రతినిధులుగా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు భాగ్యమ్మ పుల్‌సింగ్, సంగీత శేఖర్‌రెడ్డి, మంజుల రాజు, రోజా అరుణ్‌కుమార్, శారద చెన్నయ్య, అనూష కృష్ణ, అన్వర్ పాషా, మోక్తల రమేష్, శారద సల్యా నాయక్, ఘన్య నాయక్, రమేష్ నాయక్, మౌనిక లక్ష్మీరాం నాయక్, కేశ్య నాయక్, ప్రసాద్ గౌడ్, మమత లక్ష్మణ స్వామి, రవీందర్ నాయక్, శిరీష వెంకటేష్, బద్రి తారాసింగ్, లక్ష్మిపతి, మణిపాల్ నాయక్, నాయకులు ఎండీ రషీద్, సింగిల్ విండో డైరెక్టర్ కొయ్యల పుల్లయ్య, పురుషోత్తం, కిష్టల్, బొక్కల శ్రీనివాస్, మట్ట నిరంజన్, వెంకటేష్, మట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర బాధ్యతల్లో డా. బహు రవికి కీలక స్థానం

యువతను సంఘటితం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీనిధి ఫౌండేషన్ చైర్మన్ డా. బహు రవికి భారతీయ జనతా యువమోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది. ఆయనను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నవంబర్ 19న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్ చేతుల మీదుగా డా. బహు రవి నియామక పత్రాన్ని అందుకున్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్‌కు, నియామకానికి సహకరించి ప్రోత్సహించిన బీజేపీ నాయకులు తల్లోజు ఆచారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా డా. బహు రవి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ యువత అభ్యున్నతికి, బీజేవైఎం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యువతను సంఘటితం చేసి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందిస్తానని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, సహకరించిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరికీ డా. బహు రవి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అల్లందేవిచెరువులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, అల్లందేవిచెరువు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్సలు పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుర్వి నరసింహ గౌడ్, వార్డు సభ్యులు సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, సుర్వి వినోద్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు గుండు జంగయ్య గౌడ్, గుండు రాజు గౌడ్, భత్క రమేష్, సుర్వి లింగస్వామి, సుర్వి హనుమంతు, గుండు వెంకటయ్య, నరసింహ, యాదయ్య, రామాంజనేయులు, జంగయ్య, యాదమ్మ, సుశీల, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక

చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు హైస్కూల్లో శనివారం జన విజ్ఞాన వేదిక చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఇప్పటికే మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 12 హైస్కూళ్లలో 8,9,10వ తరగతి విద్యార్థులకు స్కూల్ స్థాయిలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ప్రతి స్కూల్ నుంచి టెస్ట్‌లో టాపర్‌గా నిలిచిన ముగ్గురు విద్యార్థలను మండల స్థాయికి ఎంపిక చేశారు. చండూరు హైస్కూల్‌లో నిర్వహించిన మండస్థాయి పోటీలలో ముగ్గురు విద్యార్థులు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి పరీక్ష రాశారు. ప్రభుత్వ, ప్రైవేటు మరియు కస్తూర్భా-రెసిడెన్సియల్ ను కలిపి మొత్తం మూడు విభాగాల కింద పాఠశాలకు చెందిన టీమ్‌లను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఇందులో చండూరు హైస్కూల్, సన్‌షైన్ పాఠశాల, బోడంగిపర్తి రెసిడెన్సియల్ విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈకర్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు కోటేశ్వర్‌రెడ్డి, సీనియర్ స్కూల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక డివిజన్ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, మండల అధ్యక్షుడు సంగేపు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు కొండంత అండ

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు..

చండూరు,క్రైమ్ మిర్రర్ఃి నిరుపేదలకు కొండంత అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మున్సిపాలిటీలో అనారోగ్య కారణంగా వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం నాడు స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు మున్సిపాలిటీకి చెందిన 17 మంది లబ్ధిదారులకు గాను 6,66,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్‌లతో కలిసి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుషిపాక వాసు, కోడి సుష్మా వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల వెంకన్న, చేనే సహకార సంఘం డైరెక్టర్ జూలూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.ం

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 9వ మెగా మెడికల్ క్యాంప్...

400 మందికి ఉచిత వైద్య సేవలు...

క్రైమ్ మిర్రర్ మియాపూర్: యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్‌లోని మొండో స్కోలరిస్ స్కూల్‌లో నిర్వహించిన 9వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. మమతా హాస్పిటల్ సహకారంతో, ఆరోబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ క్యాంప్ జరిగింది.ఈ క్యాంప్‌లో 400 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు, మందులు అందించారు. అవసరమైన వారికి ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పించారు. ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మమతా హాస్పిటల్ సీఈఓ విద్యా హాజరై క్యాంప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ఉదయ్ కిరణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. గత క్యాంప్‌ల ద్వారా ఉచితంగా మోకాలి మార్పిడి, కంటి ఆపరేషన్లు, ఎం.ఆర్.ఐ , సీ.టీ. స్కాన్‌లు పొందిన లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే నా బలం, సేవే నా ప్రయాణం. విద్య, వైద్యం, యువత అభివృద్ధిలో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాను అని అన్నారు.

